# పేదపిల్లలకు వైద్యసాయమే లక్ష్యం : గంగాధర్



వైద్యులను సన్మానిస్తున్న ఎంపీఏ సభ్యులు

**రేపల్లె:** పేద, మధ్య తరగతి చిన్న పిల్లలకు తమవంతుగా వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తానా మాజీ అధ్యక్షుడు నాదెండ్ల గంగాధర్ అన్నారు. ఎంపీఏ హాలులో నాదెండ్ల వెంకట నరసయ్య జ్ఞాపకార్థం గంగాధర్ చిన్నపిల్లల వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వైద్యం చేయించుకోలేని చిన్న పిల్లలకు వైద్యంతోపాటు ఉచిత మందులు, అవసరమైతే ఆపరేషన్ చేయించేందుకు కూడా ఏర్పాట్లు చేశామని చెప్పారు. చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ కె.నరసింహారావు, డాక్టర్ శిల్పా నాదెండ్ల(అమెరికా), డాక్టర్ ఎన్‌బి రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ కె.రాజేంద్ర ప్రసాద్‌లు వెయ్యి మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఆర్. వెంకటేశ్వరరావు, కొడాలి మోహన్, డాక్టర్ కె.నరసింహా రావులను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ పూర్ణానంద్, ఎంవీ సుబ్బారావు, ఎంపీఏ అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి, ఉపాధ్యక్షులు వి.ప్రకాశరావు, రత్నాకర్‌బాబు, ప్రభల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.